సృజనాత్మకతను వెలికితీయాలి

- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 6 : విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు తయారు చేసిన వంటకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళాశాలలో అదనపు గదులు, ప్రహరీ నిర్మాణానికి కలెక్టర్‌తో మాట్లాడుతానని తెలిపారు. వంటల తయారీ ద్వారా వ్యాపార దృక్పథం ఏర్పడడంతో పాటు సృజనాత్మకతను వెలికితీయవచ్చన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఈశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్ రాజ్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపాల్ మధుసూదన్‌శర్మ, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్‌వం శీకృష్ణ

మాట్లాడుతున్నఅచ్చం పేటఎమ్మెల్యేవం శీకృష్ణ

అచ్చంపేట, ఫిబ్రవరి 6 : ప్రత్యేకాధికారులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. మంగళవారం అచ్చంపేట అంబేద్కర్ ప్రజాభవన్ క్యాంప్ కార్యాలయంలో అచ్చంపేట డివిజన్‌లోని ప్రత్యేకాధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవిలో దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. గ్రామాలకు నియమించిన ప్రత్యేకాధికారులు ప్రతి రోజూ గ్రామాల్లో పర్యటిస్తూ సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని సూచించారు. ఆయా గ్రామాల్లో సమస్యలు జఠిలమైతే తమ దృష్టికి తీసుకురాలని సూచించారు. అధికారులు గ్రామాలకు వెళ్లకుండా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో గోపీరాం, జెడ్పీటీసీలు ప్రతాప్‌రెడ్డి, మంత్ర్యానాయక్, డీఎల్‌పీవో వెంకటయ్య, డీఈ హేమలత, సీడీపీవో దమయంతి, తాసీల్దార్లు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- ఆర్టీవోఎర్రి స్వామి

కల్వకుర్తి, ఫిబ్రవరి 6: వాహనదారులు రోడ్డు నియామాలు పాటిస్తూ సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని ఆర్టీవో ఎర్రిస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోడ్డు రవాణాశాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురక్షిత ప్రయాణానికి ఏకైక మార్గం రోడ్డు నిబంధనలు పాటించడమేనన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల మీ ప్రాణాలతోపాటు తోటి వాహనదారుల ప్రాణాలకు కూడా ప్రమాదమేనన్నారు. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారితోపాటు, అందులో ప్రయాణించే వారు కచ్చితంగా సీటుబెల్టు ధరించాలని సూచించారు. ఫ్యాషన్ కోసం వాహనాలు అతివేగంగా నడిపి తల్లిదండ్రులకు కడుపుకోత మిగల్చొద్దని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంవీఐ రాంబాబు, కళాశాల ప్రిన్సిపాల్ శర్వాని, వైస్ ప్రిన్సిపాల్ మల్లేశ్, అకాడమిక్ కో-ఆర్డినేటర్ సైదులు, అధ్యాపకులు శ్రీమతి, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

రవాణా శాఖ స్థలంప రిశీలన. .

కల్వకుర్తి పట్టణంలోని సర్వేనెంబర్ 99ప్రభుత్వ భూమిలో ప్రాంతీయ రవాణా కార్యాలయానికి కేటాయించిన నాలుగు ఎకరాల స్థలాన్ని మంగళవారం ఆర్టీవో ఎర్రిస్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయం అద్దె భవనంలో కొనసాగుతున్నదని, త్వరలోనే శాశ్వత భవనం నిర్మించేలా తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

రోడ్డు భద్రతాని బంధనలబు క్‌లెట్‌నుఆ విష్కరిస్తున్న ఆర్టీవోఎర్రిస్వామి

మహిళా రక్షణకే భరోసా కేంద్రం

భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 6 : జిల్లాలో మహిళలు, యువతుల రక్షణ కోసం పోలీస్‌శాఖ నిరంతరం పనిచేస్తున్నదని, అందులో భాగంగానే జిల్లా కేంద్రంలో భరోసా సెంటర్‌ను ప్రారంభించామని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన భరోసా సెంటర్‌ను అదనపు ఎస్పీ రామేశ్వర్‌తో కలిసి ఎస్పీ ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 8 భరోసా కేంద్రాలను ముందుగా డీజీపీ రవిగుప్తా వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో మహిళలు, యువతులకు రక్షణ కల్పించేందుకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. మహిళల సమస్యలకు ఒకేచోట పరిష్కారం లభించేందుకు ఈ కేంద్రం ఎంతో తోడ్పడుతుందన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామేశ్వర్, డీఎస్పీ మోహన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.

NT-319433-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

గౌడకులస్తుల అభ్యున్నతికి కృషి

- ఎక్సైజ్, పర్యాటకశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు

మంత్రి జూపల్లినిగజ మాలతో సన్మానిస్తున్న గౌడ సంఘం నాయకులు

కొల్లాపూర్, ఫిబ్రవరి 6 : సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో గౌడ కులస్తుల సంక్షేమానికి కృషి చేస్తానని ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లికృష్ణారావు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఓ పంక్షన్‌హాల్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మంత్రి జూపల్లి, ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్‌ను గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కులవృత్తిని ఆధారంగా చేసుకొని గౌడ కులస్తులు ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు తోడ్పాటునందిస్తానన్నారు. ఈ సందర్భంగా టీఐపీఎస్ రాష్ట్ర కన్వీనర్ మాచర్ల రామకృష్ణగౌడ్‌ను మంత్రి జూపల్లి కృష్ణారావు సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్,కౌన్సిలర్ శ్రీదేవిగౌతమ్ గౌడ్, మాజీ ఎంపీపీ గోవింద్‌గౌడ్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్సుమెంట్ సీఐ పరమేశ్‌గౌడ్, నాయకులు రాజశేఖర్‌గౌడ్, కిరణ్‌తేజగౌడ్, గోవింద్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, వెంకటస్వామిగౌడ్, మాజీ ఎంపీటీసీ వెంకటస్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పూలబొకేలు, శాలువాలతో తీసుకురావొద్దు..

హైదరాబాద్, కొల్లాపూర్‌లో తనను కలిసేందుకు వచ్చేవారు పూలబొకేలు, శాలువాలు తీసుకురావొద్దని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పూలబొకేలు, శాలువాలకు బదులుగా పేద విద్యార్థుల కోసం తాను ఏర్పాటు చేసిన నిధికి విరాళాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ నియోజకవర్గ గౌడ సంఘం నాయకులు విద్యానిధికి రూ.30వేలు అందజేసినట్లు తెలిపారు.

వరిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

అచ్చంపేట రూరల్, ఫిబ్రవరి 6 : వరి సాగు చేసే రైతులు సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలని అచ్చంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మండలంలోని పల్కపల్లిలో డ్రమ్‌సీడర్ పద్ధతిలో వరిసాగు చేసిన రైతులు శ్రీనివాస్‌రెడ్డి, లింగమయ్య పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పచ్చిరొట్ట ఎరువుల ఉపయోగాలు, నీటి యాజమాన్యం, కలుపుతీత యంత్రాలు, కలుపు మందుల వాడకం పై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో రైతులు సాగు చేసిన వివిధ పంటలను పరిశీలించారు. సాగు చేసిన పంటల వివరాలను విధిగా ఏఈవోలతో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో లక్ష్మణ్‌సింగ్ పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీపీపై అవిశ్వాసానికి వినతి

ఆర్డీవో నాగరాజుకు వినతిపత్రం అందజేస్తున్నఎం పీటీసీలు

కొల్లాపూర్, ఫిబ్రవరి 6 : కొల్లాపూర్ ఇన్‌చార్జి ఎంపీపీ సభావట్ భోజ్యానాయక్‌పై అవిశ్వాసం కోరుతూ బీఆర్ఎస్ ఎంపీటీసీలు మంగళవారం ఆర్డీవో నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. భోజ్యానాయక్ అసెంబ్లీ ఎన్నికల ముందు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన విషయం విధితమే. మండలంలో తొమ్మిది ఎంపీటీసీ స్థానాలకుగానూ అన్ని చోట్ల బీఆర్ఎస్ విజయం సాధించింది. ఎంపీపీ స్థానం జనరల్ మహిళకు కేటాయించగా.. సింగవట్నం ఎంపీటీసీ గాదెల సుధారాణి ఎంపీపీగా, భోజ్యానాయక్ వైస్ ఎంపీపీగా ఎన్నికయ్యారు. అనివార్య కారణాలతో సుధారాణి రాజీనామా చేసింది. దీంతో భోజ్యానాయక్ ఇన్‌చార్జి ఎంపీపీగా కొనసాగుతున్నాడు. ఆయన కూడా కాంగ్రెస్‌లో చేరడంతో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి.. ఆ పదవిని మహిళకు కట్టబెట్టాలని బీఆర్ఎస్ ఎంపీటీసీలు ఆర్డీవోకు వినతి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు నాగేంద్రమ్మ, బుచ్చయ్య, వరలక్ష్మి, రజిత, పాండు, శంకర్‌నాయక్, మంజుల ఉన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు భూమిపూజ

కోడేరు ఫిబ్రవరి 6 : మండల కేంద్రంలోని ఊరగుట్ట చౌరస్తాలో మహాత్మాజ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే విగ్రహాల ఏర్పాటుకు మాజీ ఎంపీపీ రామ్మోహన్‌రావు మంగళవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 11వ తేదీన మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి వరకు పనులను పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు శాంతయ్య, కిరణ్, అబ్దుల్ కరీం, ఆదిసోమనాథ్, నాయకులు సురేశ్, రాజు, దానయ్య పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కొల్లాపూర్, ఫిబ్రవరి 6 : పట్టణంలోని 6,13వార్డుల్లో కౌన్సిలర్లు మేకల రమ్యకుమారి నాగరాజు, మేకల శిరీష కిరణ్‌యాదవ్ మంగళవారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. 6వ వార్డులో 14వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టనున్న సైడ్ డ్రైన్, సీసీరోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే 13వ వార్డు పరిధిలో సోమశిల రోడ్డులో ఉన్న పోచమ్మ ఆలయం వద్ద సిమెంట్ ప్లాట్‌ఫాం నిర్మాణ పనులను కౌన్సిలర్ శిరీష ప్రారంభించారు.

సంత ప్రారంభం

వెల్దండ, ఫిబ్రవరి 6: మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో మంగళవారం కూరగాయల సంత ప్రారంభమైంది. ఈ సందర్భంగా రైతులు కూరగాయలను విక్రయించారు. సంత ఏర్పాటుకు కృషి చేసిన బీఆర్ఎస్ నాయకుడు కొండల్‌ను గ్రామస్తులు అభినందించి సన్మానించారు.

ప్రత్యేకాధికారుల పాత్ర కీలకం

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్

మాట్లాడుతున్నఅద నపుకలె క్టర్ కుమార్‌దీపక్

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 6 : ప్రత్యేకాధికారులు గ్రామ పంచాయతీల అభివృద్ధిలో కీలకప్రాత పోషించాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారిని ఉష, డీఆర్‌డీఏ నర్సింగరావులతో కలిసి గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీరాజ్ చట్టంపై ప్రత్యేక అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కుమార్‌దీపక్ మాట్లాడుతూ విధులు కేటాయించిన ప్రత్యేకాధికారులు ప్రజల మన్ననలు పొందుతూ జవాబుదారితనంతో వ్యవహరించాలన్నారు. నూతన పంచాయతీరాజ్ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పారిశుధ్యం, నర్సరీ, తాగునీరు, విద్యుద్దీపాలు, మురుగు, అంతర్గత రహదారుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పంచాయతీ ఎన్నికల వరకు ప్రత్యేకాధికారులు, తాసీల్దార్లు, ఇంజినీరింగ్ విభాగం, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో గ్రామ పంచాయతీల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 7నుంచి 14వ తేదీ వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 8గంటల నుంచి ప్రారంభమవుతుందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని, వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామస్థాయిలో ఏ ఒక్క ఇంటికి తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు. పారిశుధ్య వారోత్సవంలో భాగంగా ఇంటింటికీ తిరిగి ప్రజలను భాగస్వామ్యం చేయాలని కోరారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు, నర్సరీల పర్యవేక్షణ, సెగ్రిగేషన్ షెడ్డు, ఉపాధిహామీ వంటి అన్ని కార్యక్రమాలు సజావుగా నిర్వహించాలన్నారు. శిక్షణలో జిల్లాలోని 461 గ్రామ పంచాయతీల ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం

- ఊర్కొండ అంజన్నను దర్శించుకొన్న ప్రముఖులు

రథోత్సవంలోభా రీగా పాల్గొన్న భక్తులు

ఊర్కొండ, ఫిబ్రవరి 6 : మండలంలోని ఊర్కొండపేట పబ్బతి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం తెల్లవారుజామున స్వామివారి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అర్చకులు దత్తుశర్మ, శ్రీనుశర్మ, ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి రథోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం ఆంజనేయనామస్మరణ మధ్య భక్తులు రథాన్ని లాగారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, నాగర్‌కర్నూల్ జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, మాజీ సర్పంచులు నిరంజన్‌గౌడ్, ఆనంద్‌కుమార్ స్వామివారిని దర్శించుకొన్నారు.

రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి

మాట్లాడుతున్నజెడ్పీటీసీద శరథ్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

కల్వకుర్తి, ఫిబ్రవరి 6 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని కడ్తాల జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం డిమాండ్ చేశారు. మంగళవారం కల్వకుర్తిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ సాధించిన వ్యక్తి కేసీఆర్‌పై రేవంత్‌రెడ్డి అనుచిత పదజాలంతో సంబోధించడం ఎంత వరకు సమంజసమన్నారు. సీమాంధ్రుల చేతుల్లో ఆగమైపోతున్న తెలంగాణ ప్రజల బతుకుల కోసం ప్రాణాన్ని సైతం లెక్క చేయకుండా రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్‌పై రేవంత్‌రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. హుందాగా వ్యవహరించాల్సిన సీఎం చిల్లరగా దిగజారుడుగా మాట్లాడడం సరికాదన్నారు. కృష్ణా రివర్ బోర్డుకు అప్పగించిన ప్రాజెక్టుల విషయం మాట్లాడకుండా వ్యక్తిగతంగా మాట్లాడితే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. సమావేశంలో వైస్ ఎంపీపీ ఆనంద్, బీఆర్ఎస్ నాయకులు వీరయ్య, కృష్ణ, శ్రీను, లక్ష్మణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర విధానాలను ప్రతిఘటిద్దాం

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 6 : కేంద్ర ప్రభుత్వ మతోన్మాద, కార్పొరేట్ విధానాలను ప్రతిఘటిద్దామని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న పిలుపునిచ్చారు. ఈనెల 16వ తేదీన నిర్వహించనున్న గ్రామీణ బంద్‌కు మంగళవారం కేవీపీఎస్ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా కాశన్న మాట్లాడుతూ పదేండ్ల బీజేపీ పాలనలో ఆదానీ ఆస్తులు పెరిగాయే తప్పా అన్నదాతల కష్టాలు, కార్మికుల బతుకులు మాత్రం దీనంగా మారాయన్నారు. సమ్మెకు ప్రజలు మద్దతు తెలిపాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మధు, సుధాకర్, రాముడు, యాదయ్య, వెంకటయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

సమ్మె నోటీసుఅం దజేత..

తెలకపల్లి, ఫిబ్రవరి 6 : ఈనెల 16వ తేదీన నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మధ్యాహ్న భోజన కార్మికులు ఎంఈవో కార్యాలయంలో సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గోపాస్ లక్ష్మణ్, మధ్యాహ్న భోజన కార్మికులు చంద్రకళ, పుష్ప, ప్రశాంతి, సీఐటీయూ నాయకులు కాశన్న, జగదీశ్ పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి..

అచ్చంపేట రూరల్, ఫిబ్రవరి 6 : ఈనెల 16న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని అంగన్‌వాడీ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పార్వతమ్మ కోరారు. మంగళవారం పట్టణంలోని సీడీపీవో కార్యాలయ ఆవరణలో కార్మికుల సన్నాహక సమావేశం నిర్వహించారు. కనీస వేతనం రూ.26 అందించాలన్నారు. అనంతరం జూనియర్ అసిస్టెంట్ నీలమ్మకు సమ్మె నోటీసు అందజేశారు.

గ్రామీణ బంద్‌కు మద్దతుతె లుపుతున్నకేవీ పీఎస్‌నా యకులు

నీటి సంపులో పడి వృద్ధురాలు మృతి

చారకొండ, ఫిబ్రవరి 6 : మండలంలోని మర్రిపల్లికి చెందిన బిట్ల నర్సమ్మ(80) మంగళవారం ప్రమాదవశాత్తు ఇంటి ఎదుట ఉన్న నీటి సంపులో పడింది. గమనించిన కుటుంబ సభ్యులు బయటకు తీయగా, అప్పటికే మృతిచెందింది. మృతురాలికి ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

సారా పట్టివేత

అచ్చంపేట రూరల్/అచ్చంపేట టౌన్, ఫిబ్రవరి 6 : మండలంలోని దర్శన్‌గడ్డ తండా శివారులో దాడులు నిర్వహించి 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ కృష్ణయ్య తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మంగళవారం తెల్లవారుజామున ఎక్సైజ్, పోలీసుల ఆధ్వర్యంలో రూట్ వాచ్ నిర్వహిస్తుండగా, దర్శన్‌గడ్డకు చెందిన తిరుపతి ద్విచక్రవాహనంపై ప్లాస్టిక్ బాటిళ్లలో సారాను తరలిస్తుండగా అదుపులోకి తీసుకొని 20 లీటర్ల సారా, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం నిందితుడిని తాసీల్దార్ పాండునాయక్ ఎదుట బైండోవర్ చేశామన్నారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై బాలరాజు, సిబ్బంది నవీన్, బంతిలాల్ తదితరులు ఉన్నారు.

బృందావన్ గార్డెన్‌కు నిధులు ఇవ్వాలి

- జాతీయటూ రిజం కార్యదర్శికి వినతిపత్రంఅ ందజేసినఎం పీ,ఎమ్మెల్యే

వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

అచ్చంపేట రూరల్, ఫిబ్రవరి 6 : జూరాల ప్రాజెక్టు వద్ద బృందావన్ గార్డెన్ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని కోరుతూ నాగర్‌కర్నూల్ ఎంపీ రాములుతో కలిసి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మంగళవారం నేషనల్ టూరిజం కార్యదర్శి విద్యావతికి వినతిపత్రం అందజేశారు. జోగుళాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం రేవులపల్లి గ్రామ సమీపంలో నిర్మిస్తున్న బృందావన్ గార్డెన్‌కు స్వదేశీదర్శన్ పథకంలో భాగంగా అభివృద్ధి పనుల నిమిత్తం మరో రూ.84 కోట్లు మంజూరు చేయాలని కోరారు. కార్యదర్శి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 6 : పట్టణంలోని నెల్లికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తాత్కాలిక అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కమర్ షాజహాన్ సుల్తానా మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఎంఏ ఇంగ్లిష్ పూర్తి చేసి, కనిష్టంగా 55శాతం మార్కులు కలిగిన వారు డిగ్రీలో ఇంగ్లిష్ సబ్జెక్ట్ బోధించడానికి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పీహెచ్‌డీ, ఎన్‌ఈటీ, ఎస్‌ఈసీ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని, ఈ నెల 8వ తేదీ సాయంత్రం 4గంటల వరకు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సబ్సిడీ విద్యుత్ కోసం వివరాలివ్వాలి

బిజినేపల్లి, ఫిబ్రవరి 6 : అర్హులైన వారు 200యూనిట్ల వరకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీకోసం వివరాలు ఇవ్వాలని ట్రాన్స్‌కో ఎస్ఈ శివలీల అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోకి ఉచిత కరెంటు కోసం వివరాలు సేకరించే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్, రేషన్‌కార్డు, ఫోన్‌నెంబర్ వివరాలను బిల్లు ఇచ్చేందుకు వచ్చే సిబ్బందికి అందించాలన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ పథకం వర్తిస్తుందని, సర్వీస్ నెంబర్‌ను అనుసంధానం చేయాల్సి ఉన్నందునా వెంటనే వివరాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఏఈ మహేశ్, సిబ్బంది ఉన్నారు.

నాగర్‌కర్నూల్ సీఐగా కనకయ్య

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 6 : నాగర్‌కర్నూల్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా కె.కనకయ్య సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పని చేసి సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి బదిలీపై వెళ్లగా, మల్టీజోన్-2లో ఇంటలీజెన్సీలో ఉన్న కనకయ్య నాగర్‌కర్నూల్ సీఐగా నియమితులయ్యారు.

సిద్దాపూర్ ఎస్సైగా పవన్‌కుమార్

అచ్చంపేట రూరల్, ఫిబ్రవరి 6 : మండలంలోని సిద్దాపూర్ ఎస్సైగా బి.పవన్‌కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన శేఖర్‌గౌడ్ జోగుళాంబ గద్వాల జిల్లా వీఆర్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై పవన్‌కుమార్ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడుతానన్నారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల నేతలు ఎస్సైని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

చారకొండ ఎస్సై